రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లోని శ్రీ మేధా హై స్కూల్‌లో రోడ్డు భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్, మండల విద్యాధికారి శంకర్‌నాయక్ హాజరయ్యారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ... పాఠశాలల సమయంలోనే విద్యార్థులకు ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడం చాలా మంచిదని అందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ సోమ శ్రీనివాస్, డైరెక్టర్ భీంరెడ్డి, ప్రిన్సిపాల్ రాజు, ట్రాక్స్ సొసైటీ ప్రాజెక్టు హెడ్ రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే పేదల సంక్షేమం



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిసిన కొత్వాల్‌గూడ నాయకులు

శంషాబాద్: పేదల సంక్షేమమే లక్ష్యంగా ఏడాది కాంగ్రెస్ పాలన సాగిందని.. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభ్యున్నతి, సంక్షేమం సాధ్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను జనంలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పట్టణంలోని కొత్వాల్‌గూడ కాంగ్రెస్ నాయకులు శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నిలకు సమాయత్తం కావాలన్నారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్సింహ ఆధ్వర్యంలో పలువురు యువకులు కాంగ్రెస్‌లో చేరారు. సీనియర్ నాయకులు నీరటి నర్సింహ, మాజీ సర్పంచ్ గుర్రంపల్లి ప్రసన్నలింగం యాదవ్, సుందర్, శేఖర్‌గుప్తా, ప్రవీణ్‌కుమార్, రాజేష్, పత్తి నర్సింగ్‌రావు, శ్రీశైలం, రవీందర్, అల్వాల అంజయ్య, సత్తయ్య, షాబుద్దీన్, అన్వర్, శివకుమార్, మహిపాల్, మహేష్‌యాదవ్ పాల్గొన్నారు.

వేడుకగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



శ్రీవారి కల్యాణోత్సవంలో పాల్గొన్న నాయకులు

శంషాబాద్ రూరల్: రామంజాపూర్‌లో బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. కల్యాణోత్సవంలో బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రేమ్‌రాజ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నస్‌వెల్లి ప్రభాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జగ్జీవన్, శ్రీను, వంశీయాదవ్, శైలం, నాగేష్, మహేష్‌కుమార్, రాజేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సాంకేతిక ఉత్సవం

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లిలోని శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్ర, శనివారాల్లో నిర్వహించిన సాంకేతిక ఉత్సవం విద్యుత్ 5.0 ముగిసింది. ఇన్నోవేషన్ మీట్స్ ఇన్‌స్పిరేషన్ అనే థీమ్‌తో కొనసాగిన కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. కార్యక్రమ ముగింపు ఉత్సవంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.నర్మద మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలు కొత్త టెక్నీషియన్లలో జ్ఞానం, సామాజిక చిక్కుల గురించి అవగాహనతో పాటు కమ్యూనికేషన్, నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఉపయోగపడతాయన్నారు. సాంకేతికంగా తాజా పోకడలు, కొత్త అవకాశాల గురించి తెలుసుకోవటానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో 25 కళాశాలల నుంచి 1500 రిజిస్ట్రేషన్లు వచ్చాయన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారాలను అందించారు. కో ఆర్డినేటర్లు మంజుల, భవ్య, జెపి రూత్, డాక్టర్ కె. శివనాగిరెడ్డి, డి.నరేంద్రకుమార్ పాల్గొన్నారు.

పేదలకు అండగా ఉంటాం

మణికొండ: పేదరికంలో ఉన్న వారి పిల్లల వివాహాలు, విద్య, వైద్య పరంగా ఇబ్బందులు ఉన్న వారికి తమ వంతుగా ఆర్థిక సాయం అందించి వారికి అండగా ఉంటామని వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ జి.స్వరూప నగేష్‌యాదవ్ అన్నారు. శనివారం ఆమె గ్రామానికి చెందిన బాలమణి కుమారుడి వివాహానికి అవసరమైన తాళి, మెట్టెలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇప్పటి వరకు తమను ఆశ్రయించిన వంద మందికి పైగా ఇలాంటి సాయం అందించామన్నారు.



పీరంచెరువులో కార్మికులను సన్మానిస్తున్న సీఐటీయూ నేతలు



అత్తాపూర్‌లో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి..



మణికొండలో సంబరాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ ఇంచార్జి కార్తీక్‌రెడ్డి



మాజీ మహిళా కౌన్సిలర్‌లకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

మహిళా జయహో

ఘనంగా మహిళా దినోత్సవం

- మహిళా కార్మికులకు సన్మానం
- సమాజ ప్రగతిలో మహిళలది గురుతర బాధ్యత
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్
- మహిళల హక్కుల కోసం పోరాడాలి: సీఐటీయూ



మైలార్‌దేవ్‌పల్లిలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



మైలార్‌దేవ్‌పల్లిలో మహిళలను సన్మానిస్తున్న బీజేపీ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాజేంద్రనగర్ నియోజవర్గం పరిధిలో శనివారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వివిధ రంగాల్లో రాణించిన మహిళలను సన్మానిస్తూ.. వారి పోరాట పటిమే స్ఫూర్తిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పలువురు మహిళలు, మహిళా కార్మికులను ఘనంగా సన్మానించారు.

◆ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లిలో సంబరాలు ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళామణులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సృష్టికి మూలం స్త్రీ అని.. అమ్మగా, ఆలిగా, సోదరిగా, స్నేహితురాలిగా ఇలా ఎన్నో బాధ్యతలు నిర్వహిస్తుందన్నారు. అన్ని రంగాల్లో రాణిస్తూ తమవంతు పాత్రను పోషిస్తున్న మహిళా మహరాణులు ఎంతో గొప్పవారని కొనియాడారు.

మైలార్‌దేవ్‌పల్లిలో...

మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించడమే కాకుండా ఇతరులకు ఉపాధిని కల్పిస్తున్నారని ఇది ఎంతో గొప్ప విషయమని బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మి ఆధ్వర్యంలో సంబరాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్‌రెడ్డి మహిళలతో కలిసి కేక్ కట్ చేసి వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు తమ ప్రతిభ, నైపుణ్యాలతో దేశంలో అన్ని రంగాల్లో రాణించడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమంలో జయంతి, అంజమ్మ, లక్ష్మి, సుధా, ధనలక్ష్మి, అనురాధా, పూజ తదితరులు పాల్గొన్నారు.

పీరంచెరువులో...

బండ్లగూడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో శ్రామిక మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దామని సీఐటీయూ మున్సిపల్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, గండిపేట మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పీరంచెరువు వార్డు కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు సురేష్, సుభాష్, నరేందర్, తోఫిక్, జగన్మోహన్‌రావు, లక్ష్మీనారాయణ, శ్రీధర్, నవీన్, మల్లేష్, వెంకటేష్, కృష్ణ, రామాంజనేయులు, భారతమ్మ, అంజమ్మ, జె.అంజమ్మ, లావణ్య, తిరుపతమ్మ, సురేష్, ఆర్.నరేందర్, సి.హెచ్. రాము, జి.పుష్పమ్మ, జి.జ్యోతి, ఎస్.వరలక్ష్మి, టి.దివ్య, ఎం.సంపూర్ణ, డి.జానకి తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్ పరిధిలో...

అత్తాపూర్: మహిళా శక్తి ఎంతో గొప్పదని యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లతో కలిసి కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. నేతలు సదాలక్ష్మి, రమాదేవి, ఝాన్సీ, ఉమారాణి, విఘ్నేష్, కట్కూరి, చందుయాదవ్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌గూడలో...

అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జిల్లా సెక్రటరీ కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో కలిసి కేక్‌కట్ చేశారు. అనంతరం మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. నేతలు కాడెం సుధాకర్, రాచూరి రాజశేఖర్, విజయ్‌కుమార్, జయానంద్‌రెడ్డి, రావుల జగన్, రాజు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

మణికొండ: మహిళలు అన్ని రంగాలలో రాణించాలని వారు సమృద్ధిగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పి.కార్తీక్‌రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మణికొండలో బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు రూపారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర పెరగాలన్నారు. ఇప్పటికే అనేక రంగాలలో రాణిస్తున్నారని, రాజకీయంలోను రాబోయే రోజుల్లో మరిన్ని అవకాశాలు అందివస్తాయన్నారు. ఆవోపా ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవంలో రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ పాల్గొని ఓ మహిళకు కుట్టుమిషన్‌ను అందించారు.



మణికొండలో ర్యాంప్ వాక్ చేస్తున్న మహిళలు



హైదర్‌గూడలో బీజేపీ ఆధ్వర్యంలో...

వాసవి క్లబ్ కపుల్స్ మణికొండ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గవర్నర్ డాక్టర్ అనంతం పాల్గొన్నారు. మణికొండలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ యాలాల నరేష్‌లు మాజీ మహిళా కౌన్సిలర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో మహిళా కార్మి కులు కేక్ కట్‌చేసి ఉత్సవాలు జరుపుకొన్నారు.



మణికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో...



వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో...



నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో...



కుట్టు మిషన్ అందించిన ఆవోపా రాష్ట్ర అధ్యక్షుడు

తాగునీటి కోసం రోడ్డెక్కిన పద్మశ్రీహిల్స్‌వాసులు



పద్మశ్రీ కాలనీలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కాలనీవాసులు



ప్లకార్డులు, ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న దృశ్యం

- తాగునీటి కోసం రిలే దీక్షలు
- ఖాళీ బిందెలతో నిరసన
- నీటి సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యంపై ఆగ్రహం

బండ్లగూడ: గడచిన దశాబ్ద కాలంగా తాగునీరు సరఫరా చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మశ్రీహిల్స్ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళా దినోత్సవాన్ని సందర్భంగా పదేళ్లుగా నెలకొన్న తాగు నీటి సమస్యను పరిష్కరించడం లేదని రిలే దీక్షలను ప్రారంభించారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, మేనేజర్, మాజీ మేయర్లు, మాజీ కార్పొరేటర్లు అందరికీ తమ గోడు విన్నవించినా ఫలితం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించేందుకు ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడం దారుణమన్నారు. వినతిపత్రాలు ఇస్తే అవి చెత్త బుట్టపాలు అవుతున్నాయే తప్ప సమస్యకు పరిష్కారం దొరకడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎటువంటి స్పందన రాకపోవడంతో కాలనీ వాసులమంత ప్రభుత్వ పెద్దలను ఈ సమస్యకు పరిష్కారం ఇవ్వాలని కోరుతూ దీక్ష నిర్వహిస్తున్నామన్నారు. తమకు నీటిని సరఫరా చేసేంత వరకు ఈ రిలే నిరాహార దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిరసన దీక్ష ద్వారా ప్రభుత్వానికి కాలనీ వాసులు నీటి కష్టాలు తెలియజేసేలా ఆందోళనలు చేపడతామన్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి నీటి సరఫరాను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్‌రెడ్డి, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనకు అవిశ్రాంత పోరు: సీఐటీయూ



సమావేశంలో పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి: ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు ఎవరికి కష్టం వచ్చిన మొదటగా వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడేది సీఐటీయూ మాత్రమే అని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. శనివారం కాటేదాన్‌లోని డంపింగ్ యార్డులో హెచ్ఐఎంఎస్ డబ్ల్యూ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న భాస్కర్ మాట్లాడుతూ... ఈ సంస్థలో పని చేస్తున్న కార్మికులందరి శ్రేయస్సు కోసం నిరంతరం ముందుండి పని చేస్తున్న సంఘం సీఐటీయూ అన్నారు. సంఘం ఎన్నికలు ఈ నెల 12వ తేదీన జరగనున్నాయన్నారు. ఎన్నికల్లో సీఐటీయూ ఉద్యోగ భద్రత కార్మికుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కార్మికుల పక్షాన నిజాయితీగా పోరాడి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు గుర్తు చేశారు. నక్షత్రం గుర్తుపై కార్మికులంతా ఓటు వేసి అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లో ఉన్న 41 డంపింగ్ యార్డు సెంటర్లని కలిపి మేడ్చల్ జవహర్ నగర్ వద్ద మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేశామని అందులో కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.చంద్రశేఖర్, గ్రేటర్ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి శ్రావణ్‌కుమార్, హైదరాబాద్ డంపింగ్ అండ్ యూనియన్ కార్యదర్శి రమేష్, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, జి.ఎం. కురుమయ్య, ముజుబ్‌ఖాన్, బాలకృష్ణ, తిరుమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని కాపాడాలని మంత్రికి వినతి



మంత్రి పొంగులేటికి వినతిపత్రం సమర్పిస్తున్న భవానీ కాలనీవాసులు

బండ్లగూడ: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవాని కాలనీలో పార్కు స్థలాన్ని కాపాడాలని కాలనీ నేతలు తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని శనివారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ నేతలు మాట్లాడుతూ... తమ కాలనీలో పార్కులు, వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ హాల్ కోసం వెంచర్ వేసిన వ్యక్తులు వదిలి వేయడం జరిగిందన్నారు. ఇటీవల ఓ వ్యక్తి పార్కు స్థలాన్ని నకిలీ డాక్యుమెంట్ సృష్టించి అమ్మేశారన్నారు. దీంతో తమ కాలనీకి పార్కు స్థలం లేకుండాపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన మంత్రి సబంధిత అధికారులకు లేఖ రాస్తూ వివరణ కోరారని తెలిపారు. ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకొని న్యాయం చేకూరేల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ నేతలు అశోక్‌కుమార్, వెంకటేష్, మధు, సుధాన్‌రావు, శ్రీనివాస్, భిక్షుయాదవ్, వెంకట్, నవీన్‌రెడ్డి, చక్రధర్ రెడ్డి, వినోద్‌కుమార్, పరిమల్‌రాజ్, రాజశేఖర్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, పవన్‌కుమార్, మహేష్‌కుమార్, సతీష్ చంద్ర, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

శంషాబాద్ రూరల్: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో మండల పరిధిలోని మదన్‌పల్లి సమీపంలో బెంగుళూరు జాతీయ రహదారిపై గుర్తుతెలియని వ్యక్తి(30) మృతదేహం ఉందని డయల్ 100కు కాల్ రావడంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. శంషాబాద్ నుంచి షాద్‌నగర్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించారు. అతని వద్ద ఎలాంటి ఆధారాలు దొరకలేదు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

బండ్లగూడ: అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కార్పొరేషన్ శాఖ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుకోళ్ల నాగరాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కార్తీక్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కేవలం తమ సొంత ప్రయోజనాల కోసం చూస్తుందే తప్ప పేద ప్రజల సంక్షేమానికి ఏ మాత్రం కృషి చేయడం లేదని ధ్వజమెత్తారు. ఉత్తుత్తి హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు ప్రజలు రానున్న రోజుల్లో గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ప్రతి పేదకీ సంక్షేమ ఫలాలు అందేవన్నారు. ఇప్పుడు ఒక్క అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగడం లేదన్నారు. వీటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కంచుకోటగా ఉందన్నారు. పార్టీకి కార్యకర్తలే బలమన్నారు. తమ సత్తా ఏమిటో రానున్న రోజుల్లో చూపిస్తామన్నారు. స్థానిక నేతలు గాజుల చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, శ్రావణ్, రాంబాబు, నాగరాజ్, సుభాని, బాలాజీ, నరేష్, మహేష్‌గౌడ్, రామ్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు

- రూ. 18 లక్షల స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ శ్రీనివాస్

మైలార్‌దేవ్‌పల్లి: రూ. 20 లక్షల దారి దోపిడీ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు ఛేదించారు. ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ. 18 లక్షలు, ముడు మొబైల్ ఫోన్స్, మహీంద్ర ఎక్స్‌యూవీ కారును స్వాధీనం చేసుకున్నారు. శనివారం తన కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ శ్రీనివాస్ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

◆ రాఘవేంద్ర కాలనీకి చెందిన జితేందర్ బజాజ్ ఎస్ఆర్ఎం ప్రొడక్ట్స్ పరిశ్రమను నిర్వహిస్తున్నాడు. ఈ నెల 4వ తేదీన బ్యాంకు నుంచి రూ. 20 లక్షలు డ్రా చేసుకొని వస్తున్నాడు. ఈ సమయంలో నలుగురు నిందితులు కారులో వచ్చి జితేందర్ బజాజ్ బైక్‌ను ఢీకొట్టి అతడిని బెదిరించి రూ. 20 లక్షలను దోచుకొని పారిపోయారు. బాధితుడు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేపట్టారు. దీతో ఇంతకు ముందు జితేందర్ బజాజ్ వద్ద పని చేసిన సచిన్ స్వామి, ప్రస్తుతం పని చేస్తున్న ప్రశాంత్, సీతారాం, హేమంత్‌శర్మలు ముఠా ఏర్పడి ఈ దొంగతనానికి పాల్పడ్డట్లు పోలీసులు గుర్తించారు. దొంగతనం చేసిన వెంటనే నిందితులు ఆదిలాబాద్ మీదుగా మహారాష్ట్ర నుంచి రాజస్థాన్‌కు పరారైనట్లు గుర్తించారు. మహారాష్ట్ర బార్డర్‌లో కారు దిగి బస్ ఎక్కి వెళ్లినట్లు సమాచారం అందుకున్నారు. రాజస్థాన్‌లో ముగ్గురు నిందితులు సచిన్, సీతారాం, హేమంత్‌శర్మలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. అతడి కోసం గాలిస్తున్నామన్నారు. కేసు ఛేదించడంలో ప్రతిభ చూపిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మక్సూద్‌అలీ, ఎస్ఐ ప్రవీణ్, కానిస్టేబుల్స్ శ్రీకాంత్, రాజారావులను డీసీపీ అభినందించి వారికి నగదు రివార్డులను అందజేశారు.